
# వైను షాపుల్లో ఒక సాయంకాలం

జి.సి.జీవి

ఈ కథ ఇప్పటిది కాదు. మా మెడ్రాస్‌లో వైన్ షాపుల్ని రాష్ట్రీయం చేయకముందునాటిది. ఇంతకూ మా మెడ్రాసుంది చూసేరా- ఇప్పుడంతా 'సెన్నై' అంటుండారు గాని- మా సిటీని మెడ్రాసంటేనే నాకు మా గొప్పగా వుంటాది- మా మెడ్రాసు మన బారద్దేసంలోనే నాలుగు మహానగరాల్లో ఒకటని మీకందరికి తెలిసిన సంగతే గదా. మన అయిదరాబాదు మాదిరగా మా మెడ్రాసుని మెగాసిటీ అంటారో లేదో తెలవదు గానీ మెటిరోపాలిటన్ సిటీ అని మాత్రం అంటారని నేను కచ్చితంగా చెప్పగల్ను.



మా సిటీ గురించి శానా మందికి తెలిసిన యిసయాలు, తెలీని యిసయాలు కొన్ని వున్నాయి. శానామందికి తెలిసిన యిసయం ఏందంటే ఈ ఓల్ మొత్తం పెపంచకంలోని అందమయిన, పొడవాటి బీచీల్లోకెల్లా మా మెడ్రాస్ మెరీనా బీచిది రెండోస్తానం అని. అయితే ఫస్టు బీచి ఏందయ్యా అంటే కచ్చితంగా చెప్పలేను గాని పత్రికలో పన్జేసే మా బాలసుబ్రమని చెప్పేదాన్ని బట్టి చూస్తే ఈ బూమ్మీద అమెరికాలోని మియామియో గియామియో అదేనంటబ్బా ఫస్టు.

సరే. మా మెడ్రాసు గురించి శానామందికి తెలీని యిసయాలు కొన్ని సెప్తాయినుకోండి. మా మెడ్రాసు వోటేల్లలో మీకు దొరకని టిపినంటూ యేదీ లేదు. మిలిట్రీ వోటేల్ల సంగతిస్కోండి. బ్రెడ్డు టోస్టు ఆమ్లెట్టు కావాల్నా? గేదకాళ్ల సూపు- ఇక్కడ పాయా అంటార్లే దాన్ని- దోసెలే, అపం, ఇడియాప్పం, పరోటా, చపాతి, ఇడ్లీ కావాల్నా? బన్ బటరుజామూ, బ్రెడ్ బటర్‌జామూ కావాల్నా? ఇగ మాంసం, గుడ్డు కురు మాతో బాటు ఇయ్యన్నీ కావాల్నా? లేదనే నా కొడుకెవడండి? ఇక ఉత్తర దేసెంలో దొరికే రసగుల్లాలు, గులేబిజాములు సంగతి సరేసరి.

ఇంకా మా ఊరి వుడిపి వోటేల్ల సంగతింటే మీరు మరీ ఆచ్చెర్యపోతారు. దోసెల్లో ఎన్ని రకాలున్నాయో తెల్సా? సాదా దోశె, స్పెషలు సాదా దోశె, ఆనియన్ దోసె, ఊతప్పం, మసాలాదోసె, స్పెషల్ మసాలా, బట్టర్ మసాలా, ఘీ మసాలా, రవాదోశె, ఆనియన్ రవా, డ్రై ఫ్రూట్ రవా, ఎన్నయినాయండీ? పదకొండో పన్నెండో రకాల దోశెలు కదా?

ఇంక ఇడ్లీల సంగతంటారా? సాదా యిడ్లి, సాంబారిడ్లి, మినీ యిడ్లి, రవా యిడ్లి, కాంజివరం యిడ్లి ఇంకా కొత్తగా ఎన్నుండాయో నాకు తెలవదబ్బా. ఇంక వడల కాడికి రండి. మసాలొడ,



## జిగ్మో బేబీస్...

ఆ రోజుల్లో తారలంటే వెంట అమ్మలుండేవారు. తోడుగా కుక్కపిల్లలుండేవి. సెట్లో తీరిక దొరికితే వాళ్లకి ఆ మూగప్రాణులతోనే కాలక్షేపం. ఇప్పుడంతా స్పీడ్. అమ్మలు అంతర్ధానమయ్యారు. సింగిల్ హేండ్‌తో అంతా చక్కదిద్దేసుకుంటున్నారు కూతుళ్లు. కొత్త తరం వాళ్లకి ఇప్పుడు తోడు సెల్ ఫోన్లు, లాప్‌టాప్‌లూన్నూ. అమృతా ఆరోరాకు మొబైల్ పిచ్చి. మినీ మూవీస్ అన్నిటినీ అందులోకి ఎక్కించేస్తుంటుంది. ముర్రీవాలి పెరిజాద్ జోరాబియన్‌కు నెట్ సర్ఫింగ్ అంటే చచ్చే ఇష్టం. గంటలతరబడి బ్రౌజింగ్ చేస్తుంటుంది. సుష్మితాసేన్‌ది మరో వింత హాబీ. తన ఫోటోలన్నిటినీ లాప్‌టాప్‌లోకి ఎక్కించి వాటికి రకరకాల టచప్‌లు ఇస్తుంటుంది.

మెదువడ, సాంబారొడ, రసం వడ, తైరొడ(పెరుగొడ), మిళగు (మిరియాలు) వడ, కీర (ఆకు)వడ, ఆనియన్ వడ. మరి పొంగళ్ల సంగతో? వెన్‌పొంగల్ (తెల్లపొంగలి), మిళగు పొంగల్, రవా పొంగల్, చక్కెర పొంగల్, నా శ్రాద్ధం పొంగలు (ఇది నిజంగా వుందనుకునేరు. ఈ లిస్టురాయలేక చిరాకు పుట్టి అంటున్నా). ఇంక పూరీ కుర్మా, పూరీ మసాలా, పూరీ వడకరి..... అయ్యా! చాలు. ఇక రాయలేను సామి.

అప్పుడెప్పుడో మనకి సొతంతరం రాక ముందు మనోల్లంతా అనుకుంటూ వుండేవారంట సొరాజ్జెం రావాల్నేగాని మనదేసంలో పాలు, తేనె ఏరులై పారదా అని. ఆ సంగతేమో నాకు తెలవదుగాని సొతంతరమొచ్చిన యాభై ఆరేల్లకి అంటే యిప్పుడు మా వూళ్లో అంటే మెడ్రాసులో బీరు, బ్రాంది, యిస్కీ, ఇంకా రమ్మూ జిన్నులు మాత్తరం మహా నదుల మాదిరి వరదలై పారతా వుండాయబ్బా. మా మాన్ బుమిగు ముదలమైచ్చరు పున్నెమా అని. (మాన్ బుమిగ = గౌరవనీయులైన, ముదలమైచ్చర్ = ముఖ్యమంత్రి). వీధికి మూడు బ్రాంది షాపులు, పేటకి ముప్పయి బార్లు ఈ బూమ్మీద ఇంకెక్కడా సూల్లేదని ఆ మజ్జెన అదేదో ఇంగిలీసు పత్రికలో ఒక ఫారినాయన రాసిపారేసిపోయినాడని తెలుగు పేపర్‌లో పన్జేసే మా యిలేకరి ఫ్రెండు బాలసుబ్రమని చెపితే తెలిసింది.

ఆ ఫారినాయనకి యింకో సంగతి తెలిసినట్టు లేదు పాపం. అద్దరేతిరి పూట లైపు సేవింగు మందులు దొరుకతయో లేదోగాని కిక్కిచ్చే 'మందు' మాత్తరం మా సిటీలో ఎక్కడ బడితే అక్కడ దొరుకుద్ది. కాదంటే షాపెనక నుంచి తలుపు సందులో దూరి తెచ్చుకోవాల. ఇదేనా? ఏ వూరయినా అది ఎంత చిన్నా చితకాదయినా బొళబొళ తెల్లారేసరికల్లా తెరుచుకునే షాపులేవండి? టీ బంకులు. అవునా కాదా? కాని మా మెడ్రాసులో మటుకు అన్ని షాపులకంటే ముందుగా తెరుచుకునేయి 'మందు' షాపులేనబ్బా! మరి యిన్ని యిసేసాలున్న మా మెడ్రాసు సిటి- అదే చెన్నయ్ - ఇంకా గిన్నీస్ బుక్కులోకి ఎందుకు ఎక్కలేదా అని నా డవుటు. మా బాలు నడిగి తెలుసుకుంటేగాని నాకు నిదర పట్టేట్టు లేదబ్బా.

''ఏందిబే ఈ సోది?'' అని ఎనకనించి ఎవురో అన్నట్టు యినపడతావుండాది. అంతేగదా. అసలేం జరిగిందో ఆకతేందో చెప్పకుండా సుత్తి కొట్టడం తప్పేనబ్బా. వొప్పుకుంటా. అసలేం జరిగిందంటే....

నా భార్యామణి మా నెల్లూరు మూలాపేట కెల్లిందండి నిన్న. రేపో ఎల్లుండో తిరిగొస్తంది వాళ్ల మరిదిగారి అక్కగారి కూతుర్ది కోడల్ది సీమంతం చూసుకుని. చెప్పొద్దూ. నాక్కొంచెం మందేసుకోవాలనిపించింది. నా యిల్లాలు మహా పతివరత గనక అదున్నప్పుడు మనకి చాన్సు రాదు కదా. ఒకేళ చాన్సు దొరికినా నేను రెండు పెగ్గులేసుకుని మొదటాట సినేమా చూసేసి రాత్రి పది దాటేక యింటికొచ్చినా

''ఏం, మళ్లా ఆ వుచ్చ పోస్కునొచ్చినావా?'' అని ఎంటనే కనిపెట్టేస్తది. ఎనక జనమలో నా యిల్లాలు పోలీసు డాగై వుంటదేమోనని నాకో డవుటు. పేపర్లో పన్జేసే మా బాలసుబ్రమని నడిగితే ''ఏమో, వుండొచ్చేమో'' అన్నాడొకసారి. మళ్లీ ఆ సోదంతా ఎందుకులే.

మందేసుకోవాలనిపించి మా ఏరియాకి కొంచెం ఎడంగా వుండే కొత్తగా పెట్టిన ఒక వైను షాపులోకెళ్లి క్వార్టరు ఎం.సి.బ్రాంది కొనుక్కొని లోపలికి దూరేను. ఎడంపక్క ఒక హాలు. సగానికి పైగా నిండిపోయివుంది అప్పుడే. కుడిపక్కనంతా ఓపనుగా వుంది. వరసగా అయిదారు చెట్లు. ఆటి కింద చెక్క టేబిళ్లు, ప్లాస్టిక్కు కుర్చీలు. ఓపెన్ ప్లేసులో సెట్లకింద ప్రకురుతిలో కూకుని మందు కొట్టాలనిపించింది. ఒక సెట్టు కింద కురిసీలో కూకుని బ్రాంది బాటిలు మూత తీసా. బారు పిలగాడు కడిగిన గళాసు తెచ్చి నా ముందు టేబిలు మీద పెట్టాడు. సగం మందు గళాసులో పోసుకుని జగ్గులోని నీళ్లు కలుపుకుని రెండు గుటకలేసినా. అంతలో ఎవరో ఒకాయన కొంచెం కుంటుకుంటా వొచ్చి నా కెదురుగ్గా వున్న కుర్చీలు కూసున్నాడు. పాతపంచె, పొట్టి చేతుల చొక్కా. షాపులోనే అమ్మే ప్లాస్టిక్కు గళాసు రూపాయిది తెచ్చుకున్నట్టున్నాడు. క్వార్టరు ఓల్డుమాంకు రమ్ము సీసామూత తీసి సగానికి పైగా ఆ ప్లాస్టిక్కు గళాసులోకి వొంపుకున్నాడు. నాకేసి చూసి జగ్గులోని నీటిని గళాసులో పోసుకున్నాడు. అప్పుడు గమనించా ఆయన చేతి

వేళ్లని. ఒంకర్లు తిరిగున్నాయి.

అప్పుడే సీకటి పడ్డాది. సెట్ల కొమ్మలకి యేలాడే రంగు బలబులు ఎలిగినాయ్. ఆ ఎల్తురులో ఆయన మగంకేసి చూసా. లద్ది ముక్కు మిన మిన మెరుస్తా వుండాది. చెంపలమీద, గెడ్డం కింద కాయలు కట్టి వున్నాయి. నాకేదో అనుమానం వొచ్చింది. పాదాలకేసి చూసా. ఆ యేల్లు కూడా వొంకరగానే వున్నాయి. సందేహం లేదు. ఈ మనిసికి కచ్చితంగా ఆ జబ్బే అయివుంటాదని నిర్దారణ చేసుకున్నా.

జేబులోంచి చార్మినారు సిగరెట్టు తీసి ఎలిగించుకున్నాడు. రెండు తూర్లు పొగపీల్చి పైకి వొదిలేడు. గళాసులోని ద్రవాన్నంతా రెండుగుటకల్లో కాలీ చేసేడు. బారు పిలగాన్ని పిలిసి బటాని సుండల్ ఒక ప్లేటు తెప్పించుగున్నాడు. అన్ని సుండల్ నోట్లో ఏసుకుని ప్లేటుని నా ముందుకు నెట్టి ''సాప్పిడుంగోసార్' అన్నాడు. ఒద్దన్నట్టు తలాడించేను.

ఈ మూలకూకోడమే తప్పయిపోయింది ఇదొకటా అనిపించింది. ఎట్టా ఈ మనిసి నించి తప్పించుకోవాలా అని ఆలోచిస్తావుండాది నా తలకాయ. గబుక్కున లేసిపోతే ఆ యబ్బ ఏమైనా అనుకుంటాడు కదా. ఏం చెయ్యాల్రా బగమంతుడా అనుకుంటావుంటే నాకు బలే అయిడియా ఒకటి తట్టినాది. తలపైకెత్తి చెట్టు కొమ్మల్లోకి చూసి నెత్తిమింద ఏందో పడినట్టు యాక్సను చేస్తా తలతడుముకున్నా. చేరులోంచి లేచి నిలబడి కుర్చీ కాళ్లు నేలమింద సరిగ్గా ఆనటం లేదన్నట్టుగా యింకో యాక్సను చేస్తా ఆ చేరుని అట్టా యిట్టా ఆడించినా. ఇదంతా ఎదురుగుండా కూకున్న ఆ మనిషి గమనిస్తానే వుండాడు. ఏమయితే అయిందని బ్రాందీ సీసా, గళాసు చేతికి తీసుకుని ఆణ్ణించి లేచి రెండు టేబిళ్ల కవతల కొంచెం దూరంగా చెట్టులేని చోటకెల్లి కూసున్నా. ఆ మనిసి ఏమనుకుంటాడోనని నాకు లోపల పీకుతానే వుంది. గళాసులో మిగిలిన మందు తాగేసినా. సీసాలో మిగిలింది కూడా నీళ్లు కలుపుకుని కాళీ చేసేసినా. కిక్కు ఎక్కుతా వుంది. దాంతో బాటే ఆ మనిసిని గురించి ఆలోసెన్లూ వస్తావుండాయి...

గాందిమగాత్ముడంటాయన కుస్టు రోగులకి సేవలు సేసాడంట. మదర్ తెరిసా అమ్మ కూడా అంతేనంట. ఈల్లందరికంటే ముందుగా ఏసుక్రీస్తు యిట్టాంటి జబ్బు మనసుల వొల్లంతా పేమగా నిమిరి ఆళ్లని బాగు సేసినాడంట. ఇంక మనిసి జనమ మెత్తిన నేను ఆళ్ల ముందర చీమని, దోమనే కదా! ఇట్టా ఆలోచిస్తా వుంటే ఎప్పుడొచ్చి కూకున్నాడో ఆ మనిసి సిగరెట్టు పేకెట్టు, అగ్గిపెట్టి నా ముందుకి జరిపి ''ఒరు సిగెరెట్టావదు ఎడుత్తుమంగో సార్'' అన్నాడు బతిమాలుకుంటున్నట్టుగా. మళ్లీ నేను తల అడ్డంగా ఆడించేను వొద్దంటున్నట్టుగా. నాకు నిజ్జంగానే పొగతాగే అలవాటు లేదు. ఎప్పుడో మానీసేను. మితంగా మందుతాగినా పరవాలేదుగాని ఈ బీడీలు, సిగిరెట్లు తాగటం శానాడేంజరని మా బాలసుబ్రమని చెప్పినాడు కదా. బాలు సెబితే కరెక్టుగానే వుంటంది. ఎన్నో ఇంగిలీసు పేపర్లు, బుక్కులు సదువుతావుంటాడు గదా. సిగరెట్లు కూడా వొద్దనేసరి నా ముందున్నాయన మొగం అదోమాదిరి మారిపోయింది.

గళాసులోని మందంతా ఒకే గుక్కలో ఖాళీ చేసి టేబిల్ మీదికి వొంగిపోయి అరచేతుల్లో మొగం దాచుకున్నాడు. నేను ఆ మనిసికి కిక్కెక్కువైపోయి వాలిపోయేడనుకున్నాగాని ఆయన బుజాలు ఎగిరెగిరి పడుతుండాయని గమనించా.

''అయ్యో సామి! ఇదేంది? ఏడస్తున్నాడే!'' అనుకునే సరికి నాక్కూడా ఏడుపొచ్చినంత పనైంది.

నా సుట్టూ ఏసుక్రీస్తు, మదర్ తెరిసా, బుద్దుడు, గాందిమగాత్ముడూ అంతా చేరి నన్ను ముందుకి నెడతా వుండారు.

గబాల్న పైకి లేసినా, ఆ మనిసి దగ్గరికొచ్చి బుజాలు పట్టుకుని కుదిలించినా. ఉలిక్కిపడి తలెత్తి నా ముకంలోకి చూసేడు ఆ మనిసి. ఆయన కనుల్లో నీల్లు! గట్టిగా ఆయన్ని కవాలించేసుకుని ఈపంతా పేమగా నిమిరినా. కన్నీల్లు తుడిసినా. ఇసిత్రంగా నాకేసి చూసేడు.

''బెదర్! నన్ను సెమించు. నేను తప్పు సేసినా. నిన్నవమానించినా. నన్ను సెమించు'' అన్నా. అట్టా అంటావుంటే నాకు తెలీకుండానే నా గొంతు గరగరమనింది. నాకు ఏడుపొచ్చింది. ఆ మనిసి పంచెతో మొగం తుడుచుకున్నాడు.

''సామీ! ఒరు నైన్‌టీ వాంగితరముడియుమా?'' అని నాకేసి చూసేడు దీనంగా. 'నైన్ టీ' అంటే క్వార్టరులో సగం. బాయ్‌ని పిల్సి తెప్పించినా. ఆ మనిసి వొంగి నా పాదాలు తాకబోయినాడు. ఆయన బుజాలు పట్టుకుని లేపి గట్టిగా మళ్లా కావలించుకున్నా. బారు పిలగోడు మా యిద్దర్నీ యిసిత్రంగా చూస్తా వుండాడు.

నేను కురిచీలోంచి లేసినా. బారు పిలగోడు తలగోక్కుంటా నా ముందర నిలబడినాడు. జేబిలో సెయిపెట్టినా. పది రూపాయలనోటు సేతికి తగిల్నాది. ఆ పిలగాడి సేతిలో పెట్టినా. ''సిల్లర యిల్లేసార్'' అన్నాడు వాడు. నేనేం పలక్కుండా బయటికి వొచ్చేసినా.

నేనింటికి వచ్చేతలికి తలుపు తీసుండాది. లోపల లైటెలుగుతావుండాది. ఇదేందబ్బా దొంగనాకొడుకు లెవురయినా దూరినారా అనుకుంటా కొంచెం తూలతా మా యింట్లోకి దూరినా. ''నేల్లేని సమయం జూసి మల్లీ వుచ్చపోసుకొనిచ్చినావా?'' అంటూ నిలదీసింది నా యిల్లాలు. రేపో మాపో రావాల్సింది కొంచెం బిఫోరు టైముకు వొచ్చేసినట్టుంది.

''సరే. టేబిలు మీద పెట్టుండా. ఏస్కుని తిను. నేనెల్లి పడుకుంటా. నిద్దరొస్తావుండాది'' అని పడగ్గదిలోకి కెలిపోయింది నా పతివొరత. ఏ కళ నుందోగాని నన్ను ఇంటరాగేసను గింటరాగేసను సయ్ లేదు.

రచ్చించేవు బగమంతుడా అనుకుంటా వంటింటిలోకి దూరేను.


మందు దిగిపోతావుంది.

నాలో గుబులురేగతా వుంది.



## సెక్సీ సింగర్

సంచలనాలకు మారుపేరు కావడం అందరికీ సాధ్యమయ్యేది కాదు. అరుదైన వారిలో జెనెత్ జాక్సన్ ఒకరు. ఒళ్ళంతా ఒయ్యారాలను చూపిస్తూ పాప్ సంగీతంలో పేరున్న సింగర్ అయింది. హాలీవుడ్‌లో అందరికీ తెలిసిన జెనెత్...బాలీవుడ్ లోనూ అందాలను ఆరబోయాలని 'బాంబేడ్రీమ్స్' లో నటించేందుకు ఒప్పుకుందట. గొప్ప సింగర్‌గా, సంచలన హాలీవుడ్ తారగా బిరుదులన్నీ దక్కించుకున్న జెనెత్ జాక్సన్.. మైకెల్ జాక్సన్‌కు సోదరి. సెక్సీగా వుండటమంటే నన్ను చూసి నేర్చుకోమని చెప్పే వారిలో ఈమె కూడా ఒకరు.



నా కనుల ముందర వైనుషాపులో నేను కావలించుకున్న ఆ మనిసి వొంకర వేళ్లు, వుబ్బిన పెదాలు, మొకం మీద కాఫీ రంగులో అక్కడక్కడా పూచిన కాయలు, చెవుల దగ్గిర మెరిసే నునుపు అన్నీ గ్యాపకాని కొచ్చి గుబులు పుట్టించినయ్.

ఏం పనిచేసినా్రనా సామీ. తాగిన మైకంలో అని అసయ్యమేసింది. ఆయన జబ్బు నాకు తగులు కుంటదేమోనని బయ్యిం పట్టుకుంది. కొళాయికాడి కెళ్లి డెట్టాలుతో చేతులు కడిగిందే కడగటం. అన్నం గిన్నె ముందు కూకున్నానే గాని మెతుకు ముట్టడానికి మనసొప్పలా. ఎంటనే మా బాలసుబ్రమనితో మాట్లాడాలనిపించింది. మనసులోని బరువు దించుకోవాల. టైం చూసినా పదిన్నరయినాది. అయినా పరవాలా. మా బాలుగోడు పన్నెండు దాకా ఏందేదో సదూకుంటానో రాసుకుంటానో వుంటాడు. ఆడికి ఫోను చేసి ఆ సాయింత్రం నేను చేసిన నిర్వాకమంతా ఎల్లబోసుకున్నా. బాలుగాడు నాకు దయిర్యం చెప్పాడు. ఏమీ కాదులే అన్నాడు. ఇంకా కొంచెం యేదాంతం కూడా చెప్పినాడు. ఆ సోదంతా చెప్పి యిసిగించడం మెందుగ్గాని మా బాలు చెప్పిందాంట్లోని సారాంసెం మాత్రం యినిపిస్తా...

'మందు' మన సెరీరానికి సెడ్డ సేసినా మనసుకి అంటే మంచి మనసున్నోల్లకి ఒక్కోపాలి మంచే చేస్తాదంట. మంచోల్లు మందు తీసుకున్నప్పుడు ఇంకా మంచోల్లుగా మారిపోతారంట. అడిగినోల్లకి లేదనకుండా దాన దర్మాలు చేస్తారంట. దయా గుణం ఎక్కువైపోద్దంట. కస్టాల్లో వున్న వాళ్లని కావలించుకుని యేడ్చేస్తారంట. తాము చేసిన ఎదవ పనులన్నీ తలుసుకుని తలుసుకుని తెగ పచ్చాత్తాపం పడిపోతారంట. ఇంకెప్పుడూ తాక్కూడదనీ, యిదేలాస్టని పెమానాలు చేసుకుంటారంట. అంచాత నేనా జబ్బు మనిసిని కావలించుకోవడం యింతేమీ కాదంట. దాని వల్ల నాకేమీ సెడ్డ జరగదంట.... ఇంకా ఏందేందో చెప్పినాడు. నాకు నిద్దరొస్తావుండది గామాల ఆ తరువాత బాలు చెప్పింది నా తలకెక్కలా. మెల్లిగా తలుపు నెట్టుకుని గదిలోపలికి దూరి సప్పుడు సెయ్యకుండా గమ్మున నా యిల్లాలి పక్కన తొంగున్నా. కళ్లు మూతలు పడతావుండయి. అప్పుడు నాకేటనిపించిందంటే- నేను సేసింది తప్పు పనేం కాదు. నా మాదిరి మంచి మనుసులంతా ఇంకా శానా మంచోల్లవుతారు. అప్పుడు జబ్బు మనసుల్నీ మురిగ్గా వున్నోల్లని కూడా పేమగా కావిలించేసుకుని ఆళ్లకి సంతోసం కలిగించొచ్చు. నేనిట్టా అంటా వుండాను కదా అని మంచోల్లంతా మందు తాగండోయ్ అని నేను పెచారం చేస్తున్నానని ఎక్కడా అనమాకండి నాయన్లారా!

అన్నారంటే నామీదొట్టే.

## రీల్ లైఫ్...రియల్ కెమిస్ట్రీ

నిజజీవిత ప్రేమకథలు ఇక వరుసగా తెరమీద కనిపించనున్నాయి. బోణీ ఐశ్వర్యారాయ్, వివేక్ ఓబెరాయ్‌లది. 'క్యో... హోగయా నా...'లో వాళ్లిద్దరికీ ఘాటైన ముద్దు సన్నివేశం వుంది. ఆ తరువాత వారం తిరక్కుండానే కరీనా – షహీద్ కపూర్‌ల 'ఫిదా' విడుదల అవుతుంది. ఆ సినిమా బాగా ఆడాలని నిర్మాతతో పాటూ బోనీ కపూర్ కూడా కోరుకుంటున్నాడు. అతని తదుపరి సినిమాలో వీళ్లిద్దరే జంట మరి. ఫిదా సినిమా థ్రిల్లర్. 'ది ట్రూమన్ షో' సినిమాను దించేశారు. ఈ రెండు సినిమాల ప్రేరణతో సల్మాన్ ఖాన్ కూడా తన దిల్‌రుబాల కత్రీనాను కథానాయికగా పెట్టి ఓ సినిమా తీయమని చిన్నతమ్ముడిని ఆదేశించాడు. భరతుడు సరేనన్నాడు.

## మాసిపోని దుస్తులు

దుస్తుల విషయంలో మనం ఎంత జాగ్రత్తగా వున్నా, దుమ్ము, ధూళికి మాసిపోవడమో, మరకలు పడటమో లేదా చెమట వాసన రావడమో జరుగుతుంది. అలాంటి ఇబ్బంది లేకుండా నివారించేందుకు బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎన్నటికీ మాసిపోని దుస్తులకు రూపకల్పన చేశారు. ఈ దుస్తుల తయారీలో వాడే రసాయనం బట్టలకు తడి అంటనివ్వకపోవడమేగాక గ్రీజు, ఆయిల్, జిడ్డు మరకలు ఏర్పడకుండా నివారిస్తుంది. ఫ్రెంచ్ శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకువేసి నీరు, దుమ్ము, ధూళి ... ఇలా ఒకటేమిటి దుస్తులమీద ఏవి పడ్డా, మరకపడకుండా, వాటంతట అవి జారిపోయే టెఫ్లాన్ కోటింగ్ వేసిన జాకెట్లను కనిపెట్టారు. మనం వాడే నాన్‌స్టిక్ పాన్‌లన్నిటిపైనా, మసి, జిడ్డుపట్టకుండా ఈ టెఫ్లాన్ కోటింగ్ వేస్తారు. వారిలాగే తాము కూడా మరకలు ఏర్పడనివ్వని బట్టలే కనిపెడితే ఏం బాగుంటుందనుకున్నారో ఏమో మరి; ఈగలు, చీమలు, దోమలు తదితర క్రిమికీటకాలను దరిచేరకుండా చేసే ఆకర్షణీయమైన దుస్తుల తయారీ ఫార్ములాను రూపొందించారు అమెరికన్ శాస్త్రవేత్తలు. వినడానికెంతో ఆసక్తిగా వున్న ఈ దుస్తులను తొడుక్కోవాలని మనందరికీ ఎంత ఉబలాటంగా వున్నా, అందుకు మరికొన్నాళ్లపాటు ఓపిక పట్టక తప్పదు. ఎందుకంటే ఇంత సౌకర్యంగా వుండే బట్టల రూపకల్పనకు డిజైన్ చేసిన శాస్త్రజ్ఞులు మాత్రం దుస్తుల తయారీ ఫార్ములాను ఇంకా బయటపెట్టలేదు మరి!

**– డి.వి.ఆర్**